



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 20 జూన్ 2025 - పేజీలు 8


అమరావతి రాజధాని ముఖద్వారాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర నలుమూలల లోని ఏ ప్రాంతం నుండైనా రాజధాని అమరావతి లోకి ప్రవేశించాలంటే ఒక ముఖద్వారం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసింది. అందులో భాగంగా మూలపాడు ప్రాంతాన్ని ముఖద్వారంగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జిని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అధునాతనమైన బ్రిడ్జి ఏర్పాటుకు ప్లాన్లు తయారు చేయాలని సి ఆర్ డి ఏ అధికారులను ఇంతకుముందే ప్రభుత్వం ఆదేశించింది. 2016లో నే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ బ్రిడ్జిని నిర్మించాలని లాలూ తయారు చేయించారు. అమరావతి నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. మూలపాడు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారికి దగ్గరగా ఉండటం తో ఇక్కడ ప్రవేశ ద్వారం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది..

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో







## మూలపాడు వద్ద రాజధాని

# ముఖద్వార నిర్మాణం

- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
- ఐకానిక్ బ్రిడ్జి కూడా!
- 13వ నెంబర్ జాతీయ రహదారికి అనుసంధానం
- ప్లాన్ తయారు చేస్తున్న సీఆర్‌డీఏ అధికారులు

టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీలో కొలువుదీరడంతో అమరావతి రాజధాని నిర్మాణానికి ఊపు వచ్చింది. అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి చేతుల మీదుగా పునఃప్రారంభోత్సవం జరిపి, పనులు మొదలుపెట్టారు. మరోవైపు, అమరావతి ముఖద్వారంగా మూలపాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని కూడా యోచిస్తున్నారు. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో..రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. ఏడాది పాలనలో అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. రాజధాని నిర్మాణ పనులకు టెండర్లు ఖరారుతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభోత్సవం నిర్వహించారు. అలాగే పనులు కూడా ప్రారంభమయ్యాయి. రాజధాని

మిగతా 3వ పేజీలో

### నారా కోడూరు - తెనాలి

# రోడ్డుకు మహర్ధశ

- రూ.800 కోట్లతో నాలుగు వరసలు ఏర్పాటు
- మారనున్న రూపురేఖలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణం, మరమ్మత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. జాతీయ రహదారుల నిర్మాణంతో పాటుగా రాష్ట్ర రహదారుల నిర్మాణం కూడా జరుగుతోంది. ఈ క్రమంలోనే తెనాలిలోని రెండు రోడ్లకు మహర్దశ పట్టనుంది. తెనాలి – నారాకోడూరు, తెనాలి – మంగళగిరి రహదారులను పీపీపీ విధానంలో రూ.800 కోట్లు ఖర్చు చేసి నాలుగు వరుసల రహదారులుగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో

మిగతా 3వ పేజీలో



# జిల్లాలో దివ్యాంగులకు వాహనాలు..!



ఉమ్మడి గుంటూరు జిల్లాలో దివ్యాంగులకు రు. లక్ష విలువ చేసే మూడు చక్రాల వాహనాలను అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్కొక్క నియోజకవర్గానికి 10 చొప్పున మొత్తం 170 మూడు కాళ్ల చక్రాల వాహనాలను దివ్యాంగులకు అందజేయనున్నారు. ఈ మేరకు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలపడంతో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు టెండర్లు పిలిచేందుకు నిర్ణయం తీసుకున్నారు. 2025-26 సంవత్సరానికి ఈ వాహనాలను అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. అతి త్వరలో వికలాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- 100 శాతం రాయితీ
- మూడు చక్రాల వాహనాలు అందించాలని నిర్ణయం
- 17 నియోజకవర్గాలకు రూ1.75 కోట్లు కేటాయింపు
- నియోజకవర్గానికి 10 వాహనాలు

గుమ్మడి గుంటూరు జిల్లాలో దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలపడంతో, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. 2025-26 సంవత్సరానికి గాను ప్రతి నియోజకవర్గానికి 10 వాహనాల చొప్పున ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 170 వాహనాలను పంపిణీ చేయనున్నారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. ఈ ఉచిత మూడు చక్రాల వాహనాలకు ఒక్కొక్క వాహనానికి 100% సబ్సిడీతో రూ. లక్ష చొప్పున నిధులు కేటాయిస్తారు. అన్ని వసతులతో దివ్యాంగులు నడుపుకునే వీలుగా ఈ వాహనం ఉంటుంది. దీనిపై అధికారులు ఇప్పటికే కసరత్తు పూర్తి చేశారు. ఒక విధంగా చెప్పాలంటే ఇది దివ్యాంగులకు తీపి కబురే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో దివ్యాంగుల సంక్షేమ శాఖ

మిగతా 3వ పేజీలో

## "గాదె"ను కలిసిన బడేపురం జనసేన నాయకులు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో తాడికొండ నియోజకవర్గం బడే పురం గ్రామం జనసేన పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర రావుని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు  అలాగే వారి గ్రామ అభివృద్ధి కొరకు జనసేన పార్టీ తరపునుంచి అందరూ కలిసికట్టుగా కృషి చేస్తున్నట్టు తెలియజేశారు అలాగే భవిష్యత్తులో కూడా ఎన్డిఏ పార్టీల నుంచి నాయకులు అందరూ కూడా కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పెద్దలు కాలిశెట్టి మోహన్ రావు, మండల అధ్యక్షులు గులకవరపు నరేష్, తాయి చందు, ఆళ్ళ శ్రీకాంత్, పామర్తి మురళీకృష్ణ, మల్లెల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో చేరేందుకు మైనార్టీ నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు:2025-26 విద్యా సంవత్సరం కి గాను ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల యందు(మైనారిటీ బాలురు , బాలికలు) 5,6,7,8 తరగతులలో మిగిలిన మైనారిటీ సీట్ల అడ్మిషన్ ల కోసం దరఖాస్తులు కోరబడుచున్నవి. తరగతుల వారీగా ఖాళీలు వివరములు గుంటూరు బాల మరియు బాలికల పాఠశాలల యందు ప్రిన్సిపాల్ వారిని సంప్రదించవలసినది గా గుంటూరు జిల్లా కన్వీనర్ %×%. జయ ప్రకాష్ కోరటమైనది. వివరములకొరకు ఈ క్రింది ఫోన్ నంబర్లని సంప్రదించగలరు. బాలుర పాఠశాల- 8712625038. బాలికల పాఠశాల-8712625039.

## కొత్త రేషన్ కార్డులపై సర్వే

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో కొత్త రేషన్ కార్డుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. ఈ-కేవైసీ నమోదుతో కొత్త రేషన్ కార్డులను ఇవ్వనుంది. ఈ సర్వే ఆధారంగా బోగస్ రేషన్ కార్డులను ఏరివేసే పనిలో ప్రభుత్వం ఉంది. అర్హులైన వారికే కొత్త రేషన్ కార్డులు జారీ చేయనుంది. రేషన్ కార్డులు ఉన్న వారికి బియ్యం, చక్కెర, కందిపప్పు వంటివి అందిస్తోంది. కాగా, గత నెల నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తోంది.

## ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తయారు చేస్తున్నాం

**ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తయారు చేస్తున్నామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం  ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. "ప్రతి ఎమ్మెల్యేకి పనితీరుకు సంబంధించి నివేదిక ఇస్తాం. కొందరు ఎమ్మెల్యేలు పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. పనితీరు మార్చుకునేందుకు ఎమ్మెల్యేలకు 3 నెలలు గడువు ఇస్తాం. తల్లికి వందనం నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం 95 శాతం పూర్తయింది. డేటా గ్యాప్, సాంకేతిక సమస్యల వల్ల 5 శాతం ఆగింది. అమ్మఒడి నిబంధనలతోనే తల్లికి వందనం అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు విమర్శిస్తే అప్పటి నిబంధనలు తప్పు అన్నట్టే. తల్లికి వందనం నిధులు నా జేబులోకి వచ్చాయన్న విమర్శలు వచ్చాయి. తప్పుడు విమర్శలపై న్యాయపరంగా చర్యలు తప్పక ఉంటాయి. తల్లికి వందనం నిధులు నా జేబుల్లోకి వచ్చాయన్నారు.. ఏ జేబో అని వెదుకుతున్నా" అని ఎద్దేవా చేశారు.

# బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గుదిబండ

**- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల భారీ ప్రాజెక్టు రాష్ట్ర ప్రజలకు గుదిబండగా మారుతుందని మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా రూపొందుతుందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈనెల 19వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ప్రసంగిస్తూ పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అంచన వ్యయం 81 వేల 900 కోట్లు అని, భవిష్యత్తులో రెండు లక్షల కోట్ల రూపాయలకు పెరిగినా గత అనుభవాల రీత్య ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత అప్పుల పాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు కు 50 శాతం విదేశాల నుండి, 20 శాతం కేంద్ర ప్రభుత్వం నుండి, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం నుండి, మరో 20 శాతం  కాంట్రాక్టర్ల నుండి  పెట్టుబడులు  సమకూర్చుకుంటామని రాష్ట్రప్రభుత్వం తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 48 వేల ఎకరాల భూ సేకరణ అవసరమని అందులో 16 వేల ఎకరాల అటవీ



భూమిని సేకరించాలని, 38 కిలోమీటర్ల మేర టన్నల్స్ తవ్వాలని, 400 మెగావాట్ల విద్యుత్ అవసరమని, 417 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్స్ త్రవ్వాలని బొల్లాపల్లి , బనకచర్ల వద్ద రిజర్వాయర్లు నిర్మించాలని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న పోలవరం, వెనుగొండ, తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా అన్నమయ్య, జరికోన, పించ, ఉత్తరాంధ్ర సుజనా స్రవంతి లాంటి ప్రాజెక్టులు గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయని వాటిని పూర్తి చేయకుండా మరో భారీ ప్రాజెక్టు 82 వేల కోట్లతో ప్రతిపాదించడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. కేవలం కమిషన్ ల కోసం తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ,వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో బనకచర్ల ప్రాజెక్టును నిర్మించ వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి జనచైతన్య వేదిక రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులు లేకుండా ,సిడబ్ల్యుసి అనుమతులు లేకుండా, కృష్ణా రివర్ మేనేజ్మెంట్ అనుమతి ఇచ్చిన లేకుండా, అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా అక్రమంగా 90 టీఎంసీ లతో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 30 టిఎంసి లతో దిండి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాలను ఆపే విధంగా కృషి చేయాలన్నారు.

# రెవెన్యూ వసూళ్లు పెరగాలి - పన్ను ఎగవేస్తే కఠిన చర్యలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆదాయానికి గండికొడితే చూస్తూ ఊరుకునేది లేదని ముఖ్యమంత్రి  హెచ్చరించారు. వ్యాపారం చేసి పన్నులు ఎగవేద్దామంటే కుదరదని తేల్చి చెప్పారు. పన్ను ఎగవేతకు దారులు మూసివేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. వ్యవస్థలో లొసుగులను వాడుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించేందుకు ప్రయత్నించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. ఏపీలో పెట్టుబడిదారులకు, వ్యాపారులకు ఉన్న అనుకూలతలు వివరిస్తూనే పన్నులు ఎగవేస్తే కఠిన చర్యలు తప్పవన్న విషయం అర్థమయ్యేలా అధికారులు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అధికారులకు రెవెన్యూ లక్ష్యాలకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. సమయానికి పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017 నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు.



# రప్పా రప్పా అంటే తప్పేందబ్బా?' జగన్ ఏమి చెప్పాలనుకుంటున్నారు?

**గుంటూరు , మేజర్ న్యూస్ :** వైసీపీ అధినేత జగన్ బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్లకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ఆ ఫ్లెక్సీల్లో రాసిన డైలాగులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ప్రజాస్వామ్యంలో ఇలాంటివాటికి చోటు లేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో జగన్ స్పందించారు. అవును... "2029లో వైసీపీ అధికారంలోకి రాగానే గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడినీ..!" అంటూ బుధవారం జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతోన్న వేళ.. వైఎస్ జగన్ స్పందించారు. ఇందులో భాగంగా... ఆ తరహా తీరును వెనకేసుకు రావడం గమనార్హం. ఈ సందర్భంగా స్పందించిన జగన్... "గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టు నరికేస్తా" అని పోస్టర్ పెట్టారు. అది 'పుష్ప' సినిమా డైలాగ్. అది పోస్టర్ లో పెట్టినా తప్పేనా..? మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా..? పుష్పలో ఫొటోలు పెట్టినా, (యాక్షన్ చేసి చూపిస్తూ!) గడ్డం చేతితో అటు రుద్దుకున్నా.. ఇటు రుద్దుకున్నా తప్పేనా?" అని కాస్త వ్యంగంగా స్పందించారు! ఇదే సమయంలో... "ఆ పోస్టర్ పట్టుకున్న వ్యక్తికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కూడా ఉందట.. అంటే.. టీడీపీ సానుభూతిపరుడు కూడా చంద్రబాబుపై కోపంతో మారాడని సంతోషం పడదాం.. తెలుగుదేశం పార్టీని రప్పా..



రప్పా.. కోసేస్తా అని అంటున్నాడని ఆనంద పడదాం" అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే... అది సినిమాలో డైలాగ్ అన్న విషయం ఆ ఫ్లెక్సి పెట్టిన వ్యక్తితో పాటు, జగన్ తో పాటు అందరికీ తెలిసిన విషయమే. కాకపోతే.. రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో అలాంటి డైలాగులకు చోటు ఉందా అనేది ప్రశ్న! ఆ ఫోస్టర్ పెట్టిన యువకుడు ఏదో ఆవేశంగానో, అజ్ఞానంతోనో పెట్టాడనుకున్నా.. అతడి పని పోలీసులు చూసు కుంటారు. అయితే... ఐదేళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్.. ఇలాంటి విషయాల్లో కార్యకర్తలను మందలించాలి.. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శించినవారిపై చర్యలు తీసుకోవాలి.. అది లేదు సరికదా... అవి సినిమా డైలాగులని, అవి కూడా చెప్పుకున్నా తప్పేనా అని మాట్లాడటం ఏమాత్రం ఆహ్వానించదగ్గ పరిణామం కాదని అంటున్నారు పరిశీలకులు! సమాజంలో ఉద్రిక్తతలు రేపే ఇంకా చాలా డైలాగులు చాలా సినిమాల్లో ఉంటాయి.. వాటిలో కొన్ని బూతులు కూడా ఉంటాయి. వాటన్నింటిని కూడా పోస్టర్స్ లో పెట్టి ప్రదర్శించమని జగన్ చెబుతున్నారను కోవాలా.. లేక, తన కార్యకర్తలు ఫ్లెక్సీల్లో పెట్టిన ఆలోచనే తన మనసులో కూడా ఉందని, తనకు మరోసారి అధికారం ఇస్తే జరిగేది అదే అని చెప్పాలనుకున్నారా అని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్!: జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై తాజాగా చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా.. ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు.. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు.. రాష్ట్రంలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా? చంపండంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు అని చెప్పిన చంద్రబాబు... సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. %ూశ్రీంశీ =ఝుం% - కాళేశ్వరం కేసీఆర్ కట్టింది కాదు : ఈటల యూటర్న్? ఇందులో భాగంగా... సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమని.. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారని.. రాజకీయం చేస్తే వదిలిపెట్టనని.. తాట తీస్తా అని చంద్రబాబు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయారని.. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆ వ్యక్తి చనిపోయారని చెప్పిన చంద్రబాబు.. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శా? అని ప్రశ్నించారు.




# చిత్తశుద్ధితో పని చేస్తున్నాం..

- ఏపీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం : పవన్ కల్యాణ్
- ఏడాది సుపరిపాలనపై ప్రగతి నివేదిక విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి. అలా నిరంతరం పరితపించే నేను గత సంవత్సర కాలంలో చేపట్టిన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజలందరి ముందు ఉంచడం నా నైతిక బాధ్యత. అధికార బాధ్యతలు స్వీకరించి సంవత్సరం అయిన సందర్భంగా ఈరోజు మీ ముందుకు తీసుకొస్తున్నాను..' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్?కల్యాణ్? పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాబీ పర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రిగా పవన్?కల్యాణ్? బాధ్యతలు చేపట్టి గురువారంతో సంవత్సరం పూర్తైన సందర్భంగా సమగ్ర అభివృద్ధి నివేదిక విడుదల చేశారు. దీనితో పాటు పవన్?కల్యాణ్? గురువారం ఓ లేఖను విడుదల చేశారు. 'ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు... గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి అండగా నిలబడి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్లు నుండి విముక్తి చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను..' అని ఆయన పేర్కొన్నారు. 2019 నుండి 2024 వరకు ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది, అభివృద్ధికి దూరమైంది, శాంతిభద్రతలు క్షీణించాయి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి, మహిళలకు రక్షణ కరువైం దని తెలిపారు. రాష్ట్ర రాజధాని నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా కదలకుండా నిర్మానుష్యంగా మారిన సమయంలో రాష్ట్రాన్ని రక్షించేందుకు, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలనను పునరుద్ధరించేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలో, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రజల పక్షాన ఎల్లవేళలా నిలబడి పోరాడే మన సమిష్టి సహకారంతో ఎన్?డీఏ కూటమి 164 అసెంబ్లీ సీట్లను గెలిచి 94% స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక విజయం సాధించిందన్నారు. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అహర్నిశలు కృషి చేస్తూ సంవత్సర కాలంలోనే గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తూ, ప్రజల్లోనే కాకుండా, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు.

**సుపరిపాలనకు కేంద్ర సహకారం:**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో సమిష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ: పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, మీరు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలనే మా సంకల్పాన్ని గుర్తిస్తారని ఆశిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

**గత ఐదేళ్ళలో నియంతృత్వ పాలన..:**

గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఏడాదిగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై పవన్ కల్యాణ్ ప్రగతి నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలబడిన ప్రతిఒక్కరికీ, అలానే రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతిఒక్కరికీ పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

**పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపాం..:**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారిలో విశ్వాసం నింపామని అలానే కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకె ళ్తోందని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించండి

**కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయతో లోకేష్ భేటీ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్ తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. క్రీడల అభివృద్ధికి ఎపి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడావిభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించండి. రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామ స్థాయి నుంచి క్రీడల అభివృద్ధికి చేయూత నందించండి. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో హాకీ, షూటింగ్ లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయండి. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ.341.57 కోట్లతో ఎపి ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం తెలపండి. తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%బూు×%) రీజనల్ సెంటర్ ను ఏర్పాటుచేయండి. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్ ను తిరుపతిలో నెలకొల్పండి. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటుచేయండి. దేశవ్యాప్తంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రైల్వే స్పోర్ట్స్ కన్సెషన్ పాస్ లను మంజూరు చేయండి, ఏపీ లో ఈఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ... ఏపిని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తాం, ఈఎస్ఐ హాస్పిటల్స్ సేవలను మరింత విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు అందజేశారు.





# మూలపాడు వద్ద రాజధాని ముఖద్వార నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ, క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ నేపథ్యంలో రాజధాని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరో 40 వేల ఎకరాల భూమిని అమరావతి కోసం సమీకరించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే రాజధాని అమరావతిపై మరో వార్త ప్రచారంలోకి వచ్చింది. అమరావతి ముఖద్వారంగా మూలపాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారంటూ వార్తలు వస్తున్నాయి. అమరావతి ముఖద్వారంగా మూలపాడును అధికారులు పరిశీలిస్తున్నారని. తెలిసింది. మూలపాడు ప్రాంతంలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని ఇప్పటికే ప్రణాళికలు రచించారు. తాజాగా అమరావతి ప్రధాన ప్రవేశద్వారంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు ప్రాంతం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారికి దగ్గరగా ఉండటంతో దీనినే ప్రధాన ప్రవేశద్వారంగా తీర్చిదిద్దాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి**

మరోవైపు రాయపూడి నుంచి మూలపాడు వరకు కృష్ణానది మీద ఐకానిక్ బ్రిడ్జ్‌ను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు డీపీఆర్ రూపొందించడానికి కన్సల్టెంట్ నియామకానికై టెండర్లు కూడా పిలిచారు. శాఖమూరు నుంచి రాయపూడి వరకు నిర్మిస్తున్న 13వ నంబర్ జాతీయ రహదారిని మూలపాడు వద్ద మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారితో అనుసంధానించనున్నారు. ఇందుకోసం 5.2 కిలోమీటర్ల మేరకు ఐకానిక్ వంతెన నిర్మించనున్నారు. మొత్తంగా రాజధాని అమరావతి నిర్మాణ పనులను మూడేళ్లలోగా పూర్తిచేసి.. ఆంధ్రుల రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# జిల్లాలో దివ్యాంగులకు వాహనాలు..!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలుపెట్టారు. ఈ మేరకు కాంట్రాక్ట్ సంస్థను ఎంపిక చేయడానికి టెండర్లను ఆహ్వానించారు.. జులై 7 వరకు టెండర్లు వేయొచ్చు.. ఆ తర్వాత రెండు నెలల్లో అర్హుల్ని గుర్తించి వాహనాలు అందించాలని భావిస్తున్నారు. 2025-26కు సంబంధించి వాహనాలను ప్రతి నియోజకవర్గానికి 10 వాహనాలు చొప్పున ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మూడుచక్రాల ఒక్కో వాహనం ఖరీదు దాదాపు రూ.లక్ష వరకు ఉంటుంది. ఈ లెక్కన ఉమ్మడి గుంటూరు జిల్లాకు రూ.1.70 కోట్లు కేటాయించారు. ముందుగా జిల్లాకు 85 వాహనాలు ఇవ్వడానికి టెండర్లు పిలిచినట్లు తెలిసింది.. ఆ ప్రక్రియ పూర్తికాగానే అర్హుల్ని గుర్తించి పంపిణీ చేస్తారు. ఆ తర్వాత మళ్లీ అదే ధరకు మిగిలిన 85 వాహనాలకు టెండర్లు పిలుస్తారు. వాహనాలు రాగానే అర్హులకు అందజేస్తారు. ఈ వాహనాల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే ప్రభుత్వం దరఖాస్తుల్ని ఆహ్వానించనుంది. ఈ త్రిచక్ర వాహనాలు దివ్యాంగులకు అందించేందుకు కొన్ని అర్హతలు కూడా నిర్ణయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం. 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న. దివ్యాంగులకు అందజేయనున్నారు. ముందుగా డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ చదివిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. అంతేకాదు కనీసం ఏడాది నుంచి సొంతంగా ఏదైనా పని చేసుకుంటున్న (స్వయం ఉపాధి) వారికి ప్రాధాన్యత ఇస్తామంటున్నారు. అలాగే 70% లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు కూడా ఈ పథకానికి అర్హులు అంటున్నారు. ఏడాదికి ఆదాయం రూ.3 లక్షల లోపు ఉండాలి అంటున్నారు. దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు చాలా అవసరం.. డిమాండ్ కూడా ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి మాత్రమే ఈ వాహనాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం గతేడాది ప్లాన్ చేసినా కుదరలేదు.. ఈసారి మాత్రం ప్రభుత్వం టెండర్లను పిలిచి వీలైనంత త్వరగా వాహనాలను ఇచ్చేలా అడుగులు వేస్తోంది. ఈ వాహనాల కోసం జిల్లా వ్యాప్తంగా 2 వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ 170 వాహనాలతో పాటుగా స్వచ్ఛంద సంస్థల సాయంతో మరో 15 మూడు చక్రాల వాహనాలు ఇప్పించేందుకు కూడా అధికారులు ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది.

# నారా కోడూరు- తెనాలి రోడ్డుకు మహర్ధశ

(మొదటి పేజీ తరువాయి)

రహదారులకు మోక్షం కలుగుతోంది. గుంతలమయంగా మారిన రోడ్లు. కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. అలాగే కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలుచోట్ల జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులు కూడా చేపడుతున్నారు. ఇక పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో రాష్ట్ర రహదారుల నిర్మాణం, విస్తరణ పనులు కూడా చేపడుతున్నారు. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా తెనాలిలోని రోడ్లకు మహర్దశ పట్టనుంది. తెనాలిలో రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. తెనాలి- మంగళగిరి రోడ్డు, తెనాలి - నారాకోడూరు రోడ్లను నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా తెనాలి - మంగళగిరి, తెనాలి - నారాకోడూరు రోడ్లను విస్తరించనున్నట్లు ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## పెద్దవరంలో ఘనంగా జాతీయ పఠన దినోత్సవం



**నూజెండ్ల, మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో గురువారం జాతీయ పఠన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశం లో పఠనాభిలాషను రగిలించిన 'పఠన పితామహుడు' అని పిలువబడే పి.ఎన్.పనికర్ కు ఘన నివాళు లు అర్పించారు. మేధావుల చిత్రపటాలు ప్రదర్శించి పుస్తక పఠనం ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను ప్రదర్శించి విద్యార్థులచే చదివించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ పుస్తక పఠనం మన జ్ఞానాన్ని పెంచుతుందని, జ్ఞాపక శక్తిని మెరుగుపరచి ఒత్తిడి తగ్గిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. పుస్తక పఠనం వల్ల పదజాలం అభివృద్ధి చెందుతుందన్నారు. "చిరిగిన చొక్కా నైనా తొడుక్కో కాని, మంచి పుస్తకం కొనుక్కో" అన్న మేధావుల మాటలను గుర్తు చేస్తూ పుస్తక పఠన ప్రయోజనాలను తెలియ జేశారు. చిన్ననాటి నుండి విద్యార్థులందరూ పుస్తకాల పట్ల మక్కువ పెంచుకోవాలని, పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోరంపూడి రేవేంద్రపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:**

దుగ్గిరాల మండలం పరిధిలోని మోరంపూడి, రేవేంద్రపాడు గ్రామాల్లో గురు వారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి విజయబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత ,సుఖీభవ, పీఎం కిసాన్ పథకం లబ్ధి పొందుటకు అర్హత కలిగిన రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రం నందు ఈ కేవైసీ చేసుకోవాల్సిందిగా సూచించారు .దుగ్గిరాల మండలంలోని అర్హత కలిగిన 8365 మంది రైతులలో 8032 మంది రైతులు ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారని మిగిలిన 32 మంది రైతులు. కూడా పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి. మాట్లాడుతూ పంట సాగు చేస్తున్న కౌలు రైతులు, పంట సాగు హక్కు పత్రం , గ్రామ విఆర్వో , వి ఏ ఎ లద్వారా పొందాలని సూచించారు .ఖరీఫ్ సాగు కోసం వరి విత్తనాలు సబ్సిడీపై కావలసిన రైతులు తమ గ్రామ రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారి. విజయ బాబు, ఏఈఓ రమేష్ బాబు విఏఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసన సభ్యులు డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నా రన్నారు.ఈ నేపథ్యంలో 15 మందికి ?17,00,000/-రూ. చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అందజేశారు చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు



తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు కు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చురీలో గుర్తు తెలియని

# మృతదేహం

- గుర్తు పట్టిన వారు కొత్తపేట పోలీసులు సంప్రదించండి

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:**

కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం కనుగొన్నట్లు కొత్తపేట పోలీసులు గురు వారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ మహల్ రోడ్డులోని బృందా వన్ లాడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి పడి ఉండటం గమనించిన లాడ్జి ఓనర్ మాగంటి



ప్రసాద్ కొత్తపేట పోలీసులకుసమాచారం తెలియజేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి, మృతుడి ఆచూకీ కోసం చుట్టుపక్కల వారిని విచారించి ఆచూకీ లభించకపోవడంతో మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యాధికారులు ధ్రువీకరించిన మేరకు మృత దేహాన్ని మార్చురీలో ఉంచినట్లు పోలీ సులు తెలిపారు. సుమారు (35) సంవత్సరాలు కలిగిన ఊరు పేరు చిరునామా తెలియని మగ వ్యక్తి మరణించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. బృందావన్ లాడ్జి ఓనర్ మాగంటి ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. మృత దేహము గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు భద్రపరిచామని, సదరు మృతుడి ఆచూకీ గురించి సమాచారం తెలిసిన వెంటనే కొత్తపేట పోలీసు వారికి సమాచారం తెలిపి తీసుకువెళ్లవచ్చని కొత్తపేట పోలీసులు తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఫోన్ నెంబర్ : 8688831320 , 08632221815 నంబర్లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## లా అండ్ ఆర్డర్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :-**

పల్నాడు జిల్లా రెంటపాళ్ల కి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ది.18.06.2025 బుధవారం రోజున రావడం జరిగింది మాజీ సీఎం పర్యటన సందర్భంగా సత్తెనపల్లి వైసీపీ ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పోలీసు వారిని పర్మిషన్ అడగడం జరిగింది.పోలీసు వారు శాంతి భద్రతల దృష్ట్యా మాజీ సీఎం కాన్వాయ్ తో పాటు మూడు కార్లు,100 మందికి మాత్రమే పర్మిషన్ ఇవ్వడం జరిగింది అల్లర్లు,గొడవలు శాంతిభద్రతలకు విగాదం కలగకుండా చూడాలని చెప్పాం ఇచ్చిన పర్మిషన్ కు విరుద్ధంగా జిల్లాలో జగన్ పర్యటన సాగింది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలను వేసుకొని నడుచుకుంటూ ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. జగన్ పర్యటనలో కొంతమంది నాయ కలు పోలీసులపై అసత్య ఆరోపణలు చేశారు.ప్రజల ఆస్తు లను నష్ట పర్చడం జరిగింది ట్రాఫిక్ కు అంతరాయ పరుస్తూ ద్విచక్ర వాహనాలు రావడం, డీజే పర్మిషన్ లేకపోయినప్పటికీ వాటిని ఏర్పాటు చెయ్యడం జరిగింది. వీటి అన్నింటిపై న్యాయ పరమైన సలహాలు తీసుకొనిలా అండ్ ఆర్డర్ ని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యోగా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని యోగా చేసారు ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాను నిత్య జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని ఉద్దేశంతో యోగా ప్రాధాన్యతను ప్రపం చానికి తెలియజేసేలా దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన వైజాగ్ మహనగరంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా వివిఐటి స్నాతకోత్సవం



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ స్నాతకోత్సవ వేడుకలలో క్లాస్ ఆఫ్ 2025కు ఉత్తమ ప్రతిభ కనబంచిన 11 మంది విద్యార్థులకు బంగారు పతకము, ప్రశంసా పత్రాలతోపాటు 1195 మంది పట్టభద్రులకు డిగ్రీలు ప్రధానం చేసారు. ఈ వేడుకలో భారతీయ సంస్కృతిని ప్రతిభంబించేలా విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. కె. మధుమూర్తి, వివిఐటి విశ్వవిద్యాలయ చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వివిఐటియూ వైస్ చాన్స లర్ కొడాలి రాంబాబు, ప్రిన్సిపాల్ డా. వై. మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా 2021-2025 విద్యా సంవత్సరానికి గాను అత్యుత్తమ ప్రతిభ కనబరచి కళాశాల టాపర్ గా నిలచిన విద్యార్థిని పరుచూరి బిందు రేణుకకు వాసిరెడ్డి వెంకటాద్రి బంగారు పతకాని ముఖ్యఅతిధి ప్రొ. కె. మధుమూర్తి అందచేసారు. ముఖ్యఅతిధి ప్రొ. కె. మధుమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి డిగ్రీ పట్టా వెనుక ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రుల త్యాగాలు ఉంటాయని అన్నారు. డిగ్రీ అంటే కేవలం పట్టా మాత్రమే కాదు జ్ఞానాన్ని సంపాదించటం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటి, హెల్త్కేర్, ఆక్వా రంగాలలో అనేక అవకాశాలను కల్పిస్తుందని స్టార్టప్ కంపెనీలను స్థాపించి ఉద్యోగ నియమకాలను అందించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని సూచించారు. విజన్ 2047లో యువత ముఖ్య భూమికని వారివారి రంగాలలో రాణించి రాష్ట్ర దేశ ప్రగతికి తోడ్పడాలని అన్నారు. నిజమైన అకడమిక్ జర్నీ నేటి నుండి మొదలైనదని ప్రొఫెషనల్ గా, పర్సనల్గా తమని తాము మలుచుకోవాలని సూచించారు.వివిఐటి విశ్వవిద్యాలయ చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ ప్రపంచంలోనికి అడిగిడుతున్నారని ఎదురయ్యే సవాళ్ళను అదిగమించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి తమవంతు సహాయం అందించాలని తల్లిదండ్రులకు, మాతృభూమికి మంచి చేయాలని సూచించారు.వివిఐటియూ వైస్ చాన్సలర్ కొడాలి రాంబాబు మాట్లాడుతూ, 2007లో ప్రారంభమైన వివిఐటి కళాశాల అనతికాలంలోనే అనేక విజయాలను సొంతం చేసుకొని 2025లో విశ్వవిద్యాలయంగా ఎదిగిందని తెలిపారు. వివిఐటి విశ్వవిద్యాలయం విద్యార్థులకు సంపూర్ణ విద్యను, క్రమశిక్షణను అందిస్తున్నదని పరిపూర్ణవంతమైన పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు.

అనంతరం వివిఐటి ప్రిన్సిపల్ డా. వై. మల్లిఖార్జునరెడ్డి కళాశాల వార్షిక ప్రణాళికను భవిష్యత్తు కార్యాచరణను ఈవేడుకలో ప్రకటించారు. ఈకార్యక్రమములో వివిఐటి వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రటరి ఎస్. బదరి ప్రసాద్, జాయింట్ సెక్రటరి మామాళ్ళపల్లి శ్రీకృష్ణ, డీన్ ఆఫ్ అకడమిక్ డా.కె. గిరిబాబు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# గోశాలను సందర్శించిన జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమల కుమారి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :**

ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులు పంటలను సాగు చేసే ముందుగా వారి పొలంలో రసాయనాలు వీడి ఘనజీవామృతం ఒక ఎకరానికి 500 కేజీలు పొలంలో చలితే భూమి ఆరోగ్యంగా ఉండి పంట దిగుబడి పెరుగుతుందని పలనాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అన్నారు. గురువారం ముప్పాల మండలం మాదల గ్రామంలోని గోగినేని కోటేశ్వరరావు గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గోశాలలో 400 ఆవుల పేడ, మూత్రం తో రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు 300 టన్నుల ఘనజీవామృతం, పంచగవ్య తయారు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ సంబంధించిన కషాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు కావలసిన ఇన్పుట్స్ ఈ గోశాల నందు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు గోగినేని కోటేశ్వరావుని సంప్రదించి ఉత్పత్తులను తీసుకోవచ్చని ఆమె తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి డివిజన్ ఎంటీ మధుబాబు, సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

# జులై 5న సత్తెనపల్లిలో జాతీయలోక్ అదాలత్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**

రాజీపడదగిన కేసుల్లో న్యాయవాదులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యే విధంగా మీ సహకారం కూడ అవసరం అని సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువార%శీ% సత్తెనపల్లి బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ అధ్యక్షతన వచ్చే నెల 5వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ లో సత్తెనపల్లి న్యాయస్థాన పరిధిలో ఉన్న రాజీ పడదగిన కేసుల్లో ఎక్కువగా పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు చూడాలని జడ్జి కోరారు. లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేందుకు న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. ఈ సమావేశంలో ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్,1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి. ప్రియదర్శిని, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జే. సుజన్ కుమార్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మాదిగల మహా మేళాను విజయవంతం చేయండి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, పల్నాడు జిల్లా కో- కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ, సత్తనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు చింతపల్లి గంగాధర్ మాదిగ ఆధ్వర్యంలో జులై 7న జరగబోవు మాదిగల మహా మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. ముప్పాళ్ళలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ ని పల్నాడు జిల్లా కో- కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ ప్రకటించారు. పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా కందుల జార్జీ మాదిగ, సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కంభం పాటి రమేష్ మాదిగ, నియోజకవర్గ అధికార ప్రతినిధిగా చింతపల్లి శ్రీనివాసరావు మాదిగ, ముప్పాళ్ళ మండల అధ్యక్షులుగా పెనుమలూరి నాగేంద్రబాబు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శిగా గద్దల ఏసుదాస్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ ఈ నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ జూలై 7న జరగబోయే మాదిగల మహామేళను ఈ నియోజకవర్గ నుంచి అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్ర పాల్ హాజరై కేకును కట్ చేసి, మిఠాయిలు పంచారు. చంద్రాపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు అభివృద్ధి జరగాలంటే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా, పి సి సి ప్రధాన కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి, షేక్ అజీమ్, కొత్త లక్ష్మయ్య, జెట్టి శేఖర్, బీసీ సెల్ నాయకులు మంగలి పూరి శంకర్, కొరబండి ఆంటోని, రాజుపాలెం, ముప్పాళ్ళ మండల నాయకులు షేక్ ఆరిఫ్, కోట ఆనంద్, జిల్లెల్ల పాల్ రాజ్, జెట్టి శేఖర్, కోటపాటి సాంబశివరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:**




కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు మాచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. ముందుగా కేకును కట్ చేసి అందరికీ పంచారు.అనంతరం మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాల కోసం నిరంతర పోరాటం చేస్తున్నఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని,2029లోరాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోకొమ్ము కోటేశ్వరరావు,గాదె పుల్లారెడ్డి, వంగ పార్టీ నాగరాజు, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక నాపై ఆరోపణలు చేస్తున్నారు

## - ఏ ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**

రాజకీయంగా ఎదుర్కొనలేకనే నాపై దృశప్రచారం చేస్తున్నారని ఏ ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అన్నారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంజనం కోటేశ్వరరావు మాట్లాడుతూ మతాల వారిని సమానంగా భావిస్తూ ఎంతో కష్టపడి పార్టీని స్థాపించి పార్టీ బలోపేతం చేస్తుంటే రాష్ట్రంలో ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటూ ఆ సమస్యకు దిశగా పనిచేసుకుంటూ పార్టీని అన్ని నియోజక వర్గాలలో అన్ని ప్రాంతాలలో బలోపేతం చేసుకుంటున్నా సమయంలో రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక దుష్ట ప్రచారం చేస్తున్న కొంతమంది నాయకులకు ఇది సరైన పద్ధతి కాదన్నారు. మా దగ్గర ఉండే ప్రతి వ్యక్తిని సమానంగా చూసుకుంటూ అందరూ తన కుటుంబ సభ్యులుగా భావించుకుంటున్న సమయంలో కొంతమంది రాజకీయ నాయకులు నాపై బురద కబుర్లు చెప్పి మా వారి చేతే నాపై రాజకీయంగా ఎదుర్కోలేక దుష్ట ప్రచారాలు చేయిస్తున్నారన్నారు . ఎక్కడైనా సరే ఏ ఆర్ ఎస్ పార్టీ తప్పు చేసి ఉంటే నిరూపించాలన్నారు. జంజనం కోటేశ్వరరావు అంటే అందరికీ సమానంగా భావించే వ్యక్తిని అని అన్నారు. మేము అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు ఎప్పుడు మంచి చేయాలని ఆలోచనతో పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు మాపై రాజకీయంగా ఎదుర్కోలేక అనేక రకాలుగా వ్యాపార రంగంలో ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. తక్షణమే దుష్ప్రచారం మానుకుని మానుకొని ప్రజల గురించి ప్రజలకు ఏమి చేయాలి ఆలోచిస్తే అన్ని అంత మంచే జరుగుతుందన్నారు. ఏ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు దగ్గర భూములు కొనకండి అంటూ దుష్ట ప్రచారం చేస్తూ ఆరోపణలు చేస్తున్న చేపిస్తున్న వారిని ప్రతి ఒక్కరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పద్ధతిగా ఉంటూ ప్రజల గురించి ఆలోచించండి ప్రజలకు మనమేం చేయాలి ఆలోచిస్తే మంచిదని ఆ దిశగా పని చేస్తే మీ భవిష్యత్తు కూడా బాగు పడుతుందన్నారు. ప్రజలకు ఎప్పుడు మంచే జరుగుతుందని రాబోయే రోజుల్లో కూడా పార్టీని ఎంతో బలోపేతం చేయడం కోసం ఎంతో కృషి చేయడం జరుగుతుందని, ఇకనుంచైనా నాపై దుష్ప్రచారాన్ని ఆపాలన్నారు. లేనిచో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టా జవహర్ బాబు గారి ఆధ్వర్యంలో భారత దేశపు ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలలో భాగంగా గుంటూరు జిల్లాలో నీ ప్రైవేటు పాఠశాలలో చిన్నారులకు పుస్తకాలు ,పెన్సిల్ కిట్లు ,పెనులూ, బిస్కెట్లు పంచటం జరిగింది. అనంతరం చిన్నారుల తొ కలిసి కేక్ కట్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జవహర్ బాబు గారు మాట్లడుతూ గాంధీ కుటుంబం అంటేనే ఈ దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబమని, పేదల ప్రజలు పక్షాన నిలబడే వ్యక్తి శ్రీ రాహుల్ గాంధీ గారు గారూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరియూ భారత దేశానికి కాబోయే ప్రధానమంత్రి శ్రీ రాహుల్ గాంధీ గారు అని ఈ సందర్భం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉప అధ్యక్షుడు నూనె పవన్ తేజ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల ప్రసాద్ , జిల్లా కార్యదర్శి నీలం జయరాం , ఛార్లెస్ బన్నీ , నియోజకవర్గ అధ్యక్షుడు ఆలీ, ఆదమ్ షఫీ, వెంకట్, హరికృష్ణ , హేమంత్ తదితరులు పాల్గొనారు.

# బాలికోన్నత పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సత్కారం..





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల గ్రామంలోని బాలికో. న్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ .శోభా దేవి ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సత్కారం జరిగింది. .పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంతోపాటు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించే దిశగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఘనంగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. గణిత ఉపాధ్యాయురాలుగాను స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ గా వ్యవహరించిన కారంకి కామాక్షి ఈ సందర్భంగా బాలికున్నత పాఠశాల అభివృద్ధికి 25,000 రూపాయలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల తరుపున పాఠశాల హెచ్ఎం ఎస్ శోభా దేవి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కు వచ్చిన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలకగా, బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి బొకేలను అందించి సత్కరించిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థునులు తదితరులు. పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వికసిద్భారత్




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల గ్రామంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వికాసిద్భారత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. భారత ప్రధాని 11 సంవత్సరాల సుపరిపాలన లో సాధించిన విజయాలు ప్రవేశపెట్టిన పథకాలు పలు సంస్కరణ గురించి కార్యకర్తలకి కార్యక్రమాలు తెలియజేశారు. 2047 నాటికి విక్కసిద్భారత ప్రతిఫలాలు ఏ విధంగా ఉంటాయో వివరించారు వివరించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గం సభ్యురాలు యడ్లపా.టి స్వరూపారాణి ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంగర జోగేంద్ర ప్రసాద్, పి.గణేష్ , మండల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గుదిబండ

## - జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల భారీ ప్రాజెక్టు రాష్ట్ర ప్రజలకు గుదిబండగా మారుతుందని మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా రూపొందు తుందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈనెల 19వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ప్రసంగిస్తూ పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అంచన వ్యయం 81 వేల 900 కోట్లు అని, భవిష్యత్తులో రెండు లక్షల కోట్ల రూపాయలకు పెరిగినా గత అనుభవాల రీత్య ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత అప్పుల పాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు 50 శాతం విదేశాల నుండి, 20 శాతం కేంద్ర ప్రభుత్వం నుండి, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం నుండి, మరో 20 శాతం కాంట్రా క్టర్ల నుండి పెట్టుబడులు సమకూర్చుకుంటామని రాష్ట్రప్రభుత్వం తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 48 వేల ఎకరాల భూ సేకరణ అవసరమని అందులో 16 వేల ఎకరాల అటవీ భూమిని సేకరించాలని, 38 కిలోమీటర్ల మేర టన్నల్స్ తవ్వాలని, 400 మెగావాట్ల విద్యుత్ అవసరమని, 417 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్స్ త్రవ్వాలని బొల్లాపల్లి , బనకచర్ల వద్ద రిజర్వాయర్లు నిర్మించాలని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న పోలవరం, వెనుగొండ, తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా అన్నమయ్య, జరికోన, పించ, ఉత్తరాంధ్ర సుజనా స్రవంతి లాంటి ప్రాజెక్టులు గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయని వాటిని పూర్తి చేయకుండా మరో భారీ ప్రాజెక్టు 82 వేల కోట్లతో ప్రతిపాదించడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. కేవలం కమిషన్ ల కోసం తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ,వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో బనకచర్ల ప్రాజెక్టును నిర్మించ వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి జనచైతన్య వేదిక రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులు లేకుండా ,సిడబ్ల్యుసి అనుమతులు లేకుండా, కృష్ణా రివర్ మేనేజ్మెంట్ అనుమతి ఇచ్చిన లేకుండా, అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా అక్రమంగా 90 టీఎంసీ లతో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 30 టిఎంసి లతో దిండి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాలను ఆపే విధంగా కృషి చేయాలన్నారు.

# తెనాలిలో జంట హత్యలు

**- వియ్యపురాళ్లను హతమార్చి నగల దోపిడీ**

**- ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**




**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో వియ్యపురాళ్లు దారుణ హత్యకు గురయ్యారు. ఒంటరిగా ఉన్న మహిళలే లక్ష్యంగా దుండగులు దారుణానికి ఒడి కట్టారు. పట్టపగలే ఇరువురు యువకులు, ఓ మహిళ ఆటోలో వచ్చి ఇరువురిని హతమార్చి వారి ఒటిపై నగలు దోచుకుని పరారయ్యారు. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పరిశీలించగా, క్లూస్ ఆధారాలను సేకరించింది. పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక పరిమి రోడ్డులో నివాసం ఉంటున్న దాసరి రాజేశ్వరి(65), పెట్ట అంజమ్మ (73) వియ్యపురాళ్లు. రాజేశ్వరి కుమార్తెను అంజమ్మ కుమారుడు వివాహమాడాడు. అంజమ్మ భర్త నాలుగేళ్ల క్రితం మృతి చెందగా, రాజేశ్వరి భర్త ఏడాది క్రితం మృతి చెందాడు. దీంతో రాజేశ్వరి, అంజమ్మ కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. గురువారం ఇంటి సమీపంలో ఓ ఫంక్షన్కు హాజరు కావాల్సి ఉండగా బయలుదేరే సమయంలో ఓ ఆటోలో ఇరువురి యువకులు, ఓ మహిళ వచ్చి తలుపు కొట్టి లోనికి ప్రవేశించారు. పది నిమిషాల్లోనే వారు తిరిగి బయటికి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఫంక్షన్ లో భోజనాలు ముగుస్తున్న సమయంలో ఆ ఇంటి వారు వచ్చి తలుపులు నెట్టి చూడగా రాజేశ్వరి, అంజమ్మ విగత జీవులుగా పడి ఉన్నారు. ఒంటిపై తీవ్ర గాయాలు ఉన్నాయి. మృతులు అంజమ్మ చేతిలో రెండు కేజీల తూకం రాయి ఉండగా, రాజేశ్వరి చేతిలో కర్ర ఉంది. ఘటన స్థలాన్ని బట్టి నిందితులకు మృతులు ప్రతిఘటించినట్టుగా తెలుస్తుంది. వారి ఒంటిపై నగలు కూడా మాయం కావడంతో కేవలం వాటిని అపహరించేందుకే దుండగులు వీరిని హతమార్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఒంటరి మహిళల వద్ద ఆభరణాలు ఉండటం సమీపంలోని వ్యక్తులే గమనించి వాటిని అపహరించేందుకే హతమార్చి ఉంటారని భావిస్తున్నామని, సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను త్వరితగతిన పట్టుకుంటామని చెప్పారు. ఘటనా స్థలంలో డిఎస్పీ బి జనార్ధర్రావు తో చర్చించారు. పట్టణ త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. కాగా ఇప్పటికీ నిందితులను పోలీసులు గుర్తించారని, వారు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# కూటమి ప్రభుత్వంలోని వడ్డెరలకు స్థానం

గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:



ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ కార్యాలయం గుంటూరులో మీడియా సమావేశం నిర్వహించిన.మల్లె ఈశ్వరరావు వడ్డెర చైర్మన్ ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఈశ్వరరావు వడ్డెర మాట్లాడుతూవడ్డెర్ల పక్షపాతి వడ్డెర్ల సంక్షేమ సారధి మన చంద్రన్నముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రివర్యులు యువ అధినేతనారా లోకేష్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ అభివృద్ధి కొరకు ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించిన పెద్దలకు పార్టీ నాయకులకు నా జాతి వడ్డెర్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధినేత నారాచంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ నారా లోకేష్ మంగళగిరి జయహో బీసీ సదస్సులో వడ్డెర కులవృత్తి అయిన క్వారీ భూముల్లో సొసైటీలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని సుపరిపాలన సంక్షేమ అందించారు. బీసీలకు వడ్డెర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా క్వారీ భూముల్లో వడ్డెర్లకు సమచితస్థానం కల్పిస్తున్నందుకు హృదయపూర్వక కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలో కుల వృత్తుల్లో వడ్డెరలను ఇబ్బందులకు గురిచేసి బీసీ బలహీన వర్గాలను అన్ని విధాలుగా అణచివేసిన వైకాపా ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గాలు ఎన్నడూ నమ్మరన్నారు.ముఖ్యమంత్రి చంద్రన్న తోనే కోటమి ప్రభుత్వంతోనే బీసీల సంక్షేమం వడ్డెర్ల అభివృద్ధి సాధ్యం అన్ని కుటమి ప్రభుత్వాన్ని కొనియాడారు.. హర్షం వ్యక్తం చేశారు.ఇంకా బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న అలుపెరుగని పోరాట యోధుడు సంక్షేమ సారథుడుముఖ్యమంత్రివర్యులు చంద్రన్నబడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ ఫలాలను అమలు చేసి బీసీలు అన్ని విధాలుగా ఆదుకుంటారని హర్షం వ్యక్తం చేస్తూ నా సామాజిక వర్గానికి ఏ కష్టం వచ్చినా నా వంతు నేను శ్రమించి వారికి అండగా ఉంటానని గౌ"ముఖ్యమంత్రి నాపైపెట్టిన అంత గొప్ప బాధ్యతను శిరసా వహిస్తానని ఈ మీడియా సమావేశంలో మల్లె ఈశ్వరరావు వడ్డెర తెలిపారు. మీడియా సమావేశం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు చంద్రగిరి బాబు గారు , 29వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ , రాములక్ష్మణ్ ,తెలుగుదేశం పార్టీ వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

సత్తెనపల్లి జగన్ పర్యటనలో దళిత వ్యక్తి సింగయ్య మృతికి కారణం అయిన వారిపై కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు అనంతరం డైరెక్టర్ కుమార్ మాట్లాడుతూ నిన్న మాజీ సీఎం జగన్ కాన్వాయ్ లోని కారు ఢీకొని దళిత వ్యక్తి సింగయ్య చనిపోయాడు కారు ఢీకొన్న తర్వాత కనీసం ఆయన్ని పట్టించుకోకుండా పక్కన ముళ్ల పొదల్లో విసిరేసి వెళ్లిపోయారు సింగయ్య చనిపోయాడని తెలిసినా కూడా కనీసం పరామర్శించడానికి కూడా రాకపోవడం సిగ్గుచేటు రెంటపాళ్లకి చెందిన వైసీపీ నేత నాగమల్లెస్వర్రావు కేవలం బెట్టింగులు పెట్టి చనిపోయాడు. బెట్టింగులు గంజాయి మరణాలు గతంలో జగన్మోహన్ రెడ్డి 175 ఎంఎల్ఏ సీట్లకు 175 వస్తాయని రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయడం వలన అందరూ బెట్టింగులకు పాల్పడి.. అప్పులతో వారి ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు.. ఒక నాగమల్లేశ్వరరావు మరణం కాదు రాష్ట్రంలోని బెట్టింగ్ మరణాలకు మొత్తానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేయాలని పోలీసు వారిని కోరారు.అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహించి దళిత వ్యక్తి చావుకు కారణం అయిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీమంత్రి అంబటి రాంబాబు,మరియు వైసీపీ నేతలపై వెంటనే హత్య, ఎస్సీ ఎస్టి కేసులు నమోదు చేయాలి ఇప్పటికైనా వైసీపీలో ఉన్న దళిత నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బయటకు రావాలని పిలుపు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మొడితోక రామారావు,టిడిపి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చితిరాల బాలు, జిల్లా కార్యదర్శి శ్యామ్ బాబు ,నరసరావుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సునీల్ కుమార్, గురజాల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుపోగు రాంబాబు,రాజు అదితర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు..

# దశాబ్దాపు ఆదర్శ నాయకుడిగా పవన్ కళ్యాణ్

## తాను చేపట్టిన ప్రతీ శాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న జనసేనాని

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**



ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా గోడప్రతులు ఆవిష్కరించిన గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరితనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని , విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక , జవాబుదారీ పాలనతో తాను చేపట్టిన ప్రతీ శాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ దశాబ్దాపు ఆదర్శ ప్రజా నాయకుడిగా వినుతికెక్కారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారురాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా స్థానిక శ్రీనివాసరావుతోటలో గురువారం అయన గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గత వైసీపీ నియంతృత్వ, అరాచక పాలనను అంతమోందించడంలో తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ ది కీలకపాత్ర అన్నారు. తాను చేపట్టిన పంచాయితీ రాజ్, అటవీ, పర్యావరణ, గ్రామీణభివృద్ధి, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖలను జనసేనాని ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అవినీతికి, అక్రమాలకు ఏ మాత్రం తావు లేకుండా సుపరి పాలన చేస్తున్న పవన్ కళ్యాణ్కు ప్రజలు తమ హృదయాల్లో ప్రత్యేక స్థానం ఇచ్చారని పేర్కొన్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రిగా ప్రధాని మోదీ , ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడులకు చేదోడు వాదోడుగా ఉంటూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దేందుకు పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. కూటమి నేత్రత్వంలో రాష్ట్ర ప్రశాంతంగా ఉన్నారని రానున్న రోజుల్లో దేశానికే స్ఫూర్తి దాయకంగా రాష్ట్రం నిలుస్తుంద న్నారు. గుండెల నిండా దేశభక్తి, సమాజం పట్ల బాధ్యత, ప్రజల పట్ల ప్రేమ ఉన్న పవన్ కళ్యాణ్ బాటలో తాము పయనిస్తు నందుకు ప్రతీ క్షణం గర్వపడుతున్నామని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో నాజర్ వలి, మెహబూబ్ బాషా, కొత్తకోట ప్రసాద్, బద్రి, నండూరి స్వామి, బాలకృష్ణ, శేషు, ఉదయ్ చంద్ర, వెంకట్, బద్రిశెట్టి రాంబాబు, షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

# పాపసాని జయవర్ధన్ అంతిమయాత్రలో డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

సత్తెనపల్లి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన పాపసాని జయ వర్ధన్ రెడ్డి జగన్ పర్యటనలో గుండెపోటుతో మృతి చెందాడు. జయ వర్ధన్ అంతిమయాత్ర సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జయవర్ధన్ స్నేహితులు, బంధువులు, వైసిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడటం చాలా బాధాకరం

**జనసేన జిల్లా అధ్యక్షులు గాదె**




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజక వర్గం, నాదెండ్ల గ్రామానికి చెందిన నాశం ఆదినారాయణ తూబాడు గ్రామానికి చెందిన సిరి బోయిన గోపాలరావు మిరప, పత్తి రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , జనసేన సమన్వయకర్త తోట.రాజ రమేష్, నాదెండ్ల మండలం ఉపాధ్యక్షులు దడదాసుల శరత్ , మండల పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం తరపున పూర్తిగా వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాని,పట్టణ నాయకులు మునీర్ హసన్ ,మండల నాయకులు , రామారావు, పత్తి సాంబ, హర్షవర్ధన్, జగదీష్, రమణయ్య,యోబు, అచ్చు, కోల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో ఫేషియల్ రికగ్నిషన్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీల్లో ఆహార పంపిణీ సమయంలో ముఖ గుర్తింపు సాధనాలతో లబ్దిదారులను ధ్రువీకరించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ ఆదేశించింది. జూలై 1 నుంచి ఈ పద్ధతి అమల్లోకి రానుంది. అదే తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో 3–6 ఏళ్ల బాలల్లో ఎంతమంది ఆహారం తీసుకుంటున్నారో తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంది. పోషణ్ ట్రాకర్ ద్వారా ముఖ గుర్తింపు సాధనం అందుబాటులోకి వస్తుంది. ఈ–కేవైసీ, సొంత ఫొటో ద్వారా లబ్దిదారులు తమకు తాముగా నమోదు చేసుకోవచ్చు. ఆగస్టు 1 నుంచి కొత్త లబ్దిదారుల రిజిస్ట్రేషన్ కు ముఖ గుర్తింపు తప్పని సరి కానుంది.

## ఇకపై 15 రోజుల్లోనే ఓటరు కార్డు జారీ : ఎన్నికల సంఘం



గుంటూరు, మేజర్ న్యూస్ : కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు కార్డులకు సంబంధించి గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 15 రోజుల్లోనే ఓటరు కార్డు జారీ చేసేలా నిబంధనల్లో మార్పులు చేసినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ నిర్ణయంతో ప్రజలు ఓటర్ కార్డు తీసుకోవడం సులభతరం అవుతోంది. కొత్త ఓటరు దరఖాస్తులతో పాటు ఉన్న పాత వాటిలో మార్పులు కూడా ఓటర్ల జాబితా పూర్తయిన 15 రోజుల్లోనే ఇస్తామని తెలిపింది. దీని కోసమే తమ ఐటీ మాడ్యూల్‌లో కీలక మార్పులు చేశామని పేర్కొంది.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777






# 23న సీఎం చంద్రబాబు వెలగపూడి రాక

**సచివాలయ సమీపంలో సుపరిపాలన, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తుళ్లూరు మండలం వెలగపూడి రాష్ట్ర సచివాలయం సమీపంలో ఈ నెల 23వ తేదీన "సుపరిపాలన – స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను గురువారం సాయంత్రం సీఆర్డీఏ కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కన్నబాబు, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ నవీన్ కుమార్, పరిశీలించారు. కార్యక్రమం ఏర్పాటుకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. నిర్దేశించిన మేరకు అధికారులు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు , తుళ్ళూరు డిఎస్పీ మురళి కృష్ణ, తుళ్లూరు మండల డిప్యూటీ తహసిల్దార్ వసంత రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 24 గంటలూ ప్రజల సేవలోనే..

- ఏ సమస్య వచ్చినా ముందుంటాం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- నియోజకవర్గంలో రూ.76 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైయిన్లు, పైపు లైన్ల నిర్మాణానికి శంకుస్థాపన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

24 గంటలపాటు ప్రజా సేవలోనే నిమగ్నమయ్యామని, ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తాము ముందుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సీసీ రోడ్లు, సీసీ రోడ్లు, పైపు లైన్ల నిర్మాణానికి రూ.76 లక్షలతో మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి శంకుస్థాపనలు చేశారు. తొలుత ఆయా ప్రాంతాలకు వెళ్లిన నసీర్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాకీర్ హుస్సేన్ నగర్ లో రూ.40 లక్షలతో సీసీ డ్రెయిన్లు, శ్రీనగర్ లో సీసీ రోడ్లకు రూ.27 లక్షలతో, వినోభా నగర్ లో పైపు లైన్ల నిర్మాణానికి రూ.9 లక్షలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని ప్రాంతాల్లో పర్యటిస్తుంటే ప్రజల నుంచి దగ్గరకు వచ్చి.. తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు పడ్డాయని, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలని చెబుతున్నారని అన్నారు. తమ బిడ్డల చదువులకు ఇక ఢోకా లేదని సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో ఈ ప్రాంతాల్లో అడుగుపెట్టాలంటే ప్రజలు ఇబ్బందులు పడేవారని, చినుకు పడితే చాలు రోడ్లన్నీ మురుగుతో అధ్వానంగా కనిపించేవని చెప్పారు. కేవలం ఏడాది కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి సరికొత్త నిర్వచనం చెప్పామని వివరించారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ .. గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, చెప్పిన మాట చెప్పినట్లుగా అమలు చేస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహకారంతో గుంటూరు నగరాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు నడుం కట్టామని, 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని వెల్లడించారు. ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపించే ప్రభుత్వమని స్పష్టం చేశారు.

# గ్రీవెన్స్ డేలో ప్రజలు, పార్టీ నేతల నుండి అర్జీలు స్వీకరణ

**స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజలు, అధికారుల నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిశ్కరించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ప్రజలకు, పార్టీ శ్రేణులకు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అని ఇప్పటికే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదని, అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. శానిటేషన్, వీధి దీపాలు, కుక్కల బెడద సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి, నగర పాలక సంస్థ కమిషనర్ మరియు మున్సిపల్ అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.